Nayi Disha
inform · connect · empower

# ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్

ఫాక్ట్‌షీట్

## ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ASD) అంటే ఏమిటి?

ASD అనేది ఒక నాడీ సంబంధిత రుగ్మత (Neurological disorder) మరియు దీనివల్ల ప్రభావితమైన పిల్లలు మాట్లాడడంలో, సాంఘికరించడంలో మరియు నేర్చుకోవడంలో ఇబ్బంది పడవచ్చు.



మీరు మీ పిల్లల అభివృద్ధిలో ఏదో సరిగా లేదని గమనించినట్లయితే



ఊహించిన విధంగా ఇతర పిల్లలతో ఆడడం లేదా సంభాషించడం లేదు



ఊహించిన విధంగా మాట్లాడరు



ఇతరులతో మాట్లాడేటప్పుడు వారి కళ్ళలోకి చూడడం మరియు చిహ్నాలను ఉపయోగించడం కానీ చేయరు.

## ASD యొక్క ప్రారంభ సంకేతాలు ఏమిటి?

(5 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న పిల్లలకు)

అవి రోగ నిర్ధారణ కోసమో లేదా సమగ్రమైన ప్రారంభ లక్షణాల కోసమో ఉద్దేశించబడినవి కావు



### భాష మరియు మాట్లాడటం

- వారి పేరుకు ప్రతిస్పందన లేకపోవటం
- భాషాభివృద్ధి ఆలస్యంగా జరగడం
- ఒకే మాదిరిగా ఉన్న పదాలను మరియు పదబంధాలను తరచుగా పునరావృతం చేయడం
- ఇతరులతో మాట్లాడేటప్పుడు భాష యొక్క ఉపయోగం ఎక్కువగా చేయకపోవటం

### సామాజిక పరస్పర చర్య

- తక్కువగా లేదా అస్సలు లేకపోవడం
    - సామాజిక ఆసక్తులు లేదా పరస్పర చర్యలు
    - ఆడుకుంటున్నట్లు నటించడం
    - ఇతరులతో మాట్లాడేటప్పుడు వారి కళ్ళల్లోకి చూడటం
    - వస్తువులు సూచించడానికి వేళ్ళు ఎత్తి చూపలేరు

### పునరావృత మరియు నిరోధిత ప్రవర్తన

- ఎక్కువ దృష్టి లేదా అసాధారణమైన ఆసక్తులు
- మళ్లీ మళ్లీ 'ఒకే మాదిరి' ఉన్న కదలికలు ఉదా: చేతులను పైకి కిందకి ఊపడం, నిలబడినపుడు శరీరాన్ని ఊపడం, తిరుగుతూ ఉండటం, వేళ్ళను విదిలించడం.
- మళ్లీమళ్లీ చేసేవి ఉదా: తలుపులను తీయడం మరియు మూయడం లేదా లైట్ స్విచ్ లను పైకి, కిందకి చేయడం
- ఇంద్రియాల ప్రేరణకు ఎక్కువగా/ తక్కువగా స్పందించడం. ఉదా: అల్లికలు, ధ్వనులు,వాసనలు.
- అవే నిత్యకృత్యాలను అనుసరించాలని పట్టుబట్టడం

ASD యొక్క ప్రారంభ సంకేతాలను గుర్తించారా?
మోడిఫైడ్ చెక్ లిస్ట్ ఫర్ ఆటిజం ఇన్ టోడ్లర్ (M-CHAT) క్వాంటిటేటివ్ చెక్‌లిస్ట్ ఫర్ ఆటిజం ఇన్ టోడ్లర్ (Q-CHAT) తీసుకోవడం ఆన్‌లైన్‌లో ఉచితంగా లభిస్తుంది. దయచేసి ఇది ASD కోసం రోగ నిర్ధారణ సాధనం కాదని గమనించండి. ఇది ASDకు ఎక్కువ ప్రమాదం ఉన్న పిల్లలను గుర్తించడంలో సహాయ పడుతుంది.

## ASD ఎర్ర జెండాలను గుర్తించినప్పుడు ఎవరిని సంప్రదించాలి?

మీ పిల్లల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ఆందోళనలు కలిగి ఉంటే Q-CHAT/M- CHAT ఫలితాలతో సంబంధం లేకుండా, మీ స్కోర్ల వివరాలను నిర్ధారణ కోసం ఒక సర్టిఫైడ్ డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్లండి.

**శిశువైద్యుడు/డెవలప్ మెంటల్ శిశువైద్యుడు**





**సైకాలజిస్ట్/ఛైల్డ్ మానసిక వైద్యుడు**

## ఎందుకు నా బిడ్డకి ASD అభివృద్ధి చెందింది?



**ASD ఒక జన్యు పరిస్థితి. తల్లిదండ్రుల్లో ఒకరు దీనికి కారణమయ్యారని కాదు.**

నిర్దిష్ట జన్యువులను గుర్తించి అధ్యయనం చేస్తున్నారు.

- **ASD అనేది ఒక జన్యు రుగ్మత కాదు, కానీ బహుళ జన్యువులలోని లోపాల వల్ల సంభవించే అవకాశం ఉంది.**
- **తల్లిదండ్రుల నుండి వారసత్వంగా పొందకుండా లోపాలు పిల్లలలో డెనోవో (కొత్త సంఘటన) కనిపిస్తాయి.**
- **ASD యొక్క కారణం గురించి మరింత అర్థం చేసుకోవడానికి పరిశోధనలు కొనసాగుతున్నాయి.**



## ASD ఎలా నిర్ధారణ అవుతుంది?



శిక్షణ పొందిన వైద్యుడు పిల్లల ప్రవర్తన మరియు సామర్థ్యాలు ASD కోసం **DSM V విశ్లేషణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి.**

ప్రామాణిక ASD అంచనాను జాగ్రత్తగా పరిశీలించడం -

- పిల్లలను సామాజికంగా ఎలా ఇంటరాక్ట్ చేస్తుంది మరియు సంజ్ఞలు/వ్యక్తీకరణలను ఉపయోగిస్తుంది.
- పిల్లవాడు ఆటలో ఎలా నిమగ్నమయ్యాడు
- పిల్లల ఊహ శక్తి
- పరిమితం లేదా పునరావృత ప్రవర్తనలు, ఏవైనా
- అసాధారణమైన ఇంద్రియాలకు సంబంధించిన అభిరుచులు లేదా పిల్లలకి ఏదైనా విరక్తి ఉంటే

అంచనా తర్వాత మీరు రెండు అవకాశాలను ఎదుర్కొంటారు

- ASD నిర్ధారణ
- ASD నిర్ధారణ ప్రమాణాలు నెరవేరలేదు. పిల్లల ఆరోగ్యానికి సంబంధించి వేరే వివరణలు చర్చించబడతాయి.

రోగ నిర్ధారణ నిర్ధారించబడిన తరువాత, మీ పిల్లల ఆరోగ్యాన్ని నిర్వహించడానికి సమర్థవంతమైన మార్గాల కోసం మీ వైద్యుడిని అడగడానికి వెనుకాడకండి.

***గమనిక:*** *మీ శిశువైద్యుడు ASD కోసం ఖచ్చితమైన రోగ నిర్ధారణకు రావడానికి క్రింద చూపిన పరీక్షల కలయికను ఉపయోగించవచ్చు. పరీక్షల్లో CARS-2, ADOS-2, ADI-2, ADI-R, ISAA ఉన్నాయి. అన్ని పరీక్షలు తీసుకోవలసిన అవసరం లేదు. సంబంధిత పరీక్షలను ఎంచుకోవడానికి ఒక వైద్యుడు వారి తీర్పును ఉపయోగించాలి.*

ASD ని నిర్ధారించగల వైద్య పరీక్షలు లేవు, మానసిక మూల్యాంకనాలు మాత్రమే ASD ని నిర్ధారించగలవు.

**నిర్ధారణ కోసం అడగడానికి వెనుకాడవద్దు.**

## ASD కోసం ఆధార పూరితమైన థెరపీలు - వాటి నిర్వహణ

### స్పీచ్ & లాంగ్వేజ్ థెరపీ

- పిల్లల మాటలకు సంబంధించి మరియు సామాజికపరంగా మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపర్చడంలో స్పీచ్ లాంగ్వేజ్ థెరపీ సహాయపడుతుంది.
- మాట్లాడే సామర్థ్యాన్ని మెరుగుపరచటం ద్వారా అవాంఛిత ప్రవర్తనను తగ్గించవచ్చు.

### ప్రవర్తన నిర్వహణ

ప్రవర్తన నిర్వహణ కింది అంశాలపై ఆధారపడుతుంది:

- పెరుగుతున్న అనుకూల ప్రవర్తన
- ప్రవర్తన సమస్యలకు కారణాలు తగ్గించడం
- ప్రతికూల ప్రవర్తన తగ్గించడం

### స్ట్రక్చర్డ్ టీచింగ్ అండ్ డెవలప్ మెంటల్ మోడల్

సమర్థవంతమైన బోధన మరియు వికాసాత్మక నమూనాలు ఉన్నాయి:

- అప్లైడ్ బిహేవియర్ అనాలసిస్(ABA)
- డెన్వర్ మోడల్, రిలేషన్ షిప్ డెవలప్ మెంటల్ ఇంటర్వెన్షన్ (RDI), రెస్పాన్సివ్ టీచింగ్ (RT)మొ...
- TEACCH మెథడ్

### పిక్టోరియల్ ఎక్స్చేంజ్ కమ్యూనికేషన్ సిస్టమ్ (PECS)

- PECS అనేది ఒక కమ్యూనికేషన్ సాధనం, ఇది విజువల్ ఇమేజెస్ వాడకం ద్వారా ఒక వ్యక్తి నుండి ఒక వస్తువును పొందటానికి తక్కువ లేదా సంభాషించ లేని వ్యక్తికి సహాయపడుతుంది.

### వృత్తి చికిత్స/ ఆక్యుపేషనల్ థెరపీ(OT)

పిల్లలు నేర్చుకోవటానికి OT సహాయపడుతుంది

- మోటార్ నైపుణ్యాలు (కదలికలకు సంబంధించిన)
- రోజువారీ జీవనం కోసం కార్యకలాపాలు (పళ్ళు తోముకోవడం, దుస్తులు ధరించడం మొదలైనవి)

**ఆధారిత అభ్యాసమైన ASD నిర్వహణ కోసం బిహేవియర్ థెరపీ అత్యంత ప్రభావవంతమైన సాక్ష్యం.**

# మీరు ఒంటరిగా లేరు - సహాయం మరియు మార్గదర్శకత్వం పొందండి

## మీ పిల్లల కోసం ఉత్తమమైనదాన్ని చేయండి

- ✔ **మీ పిల్లలకి ఎలా సహాయం చేయాలో, ఆలోచించి ప్లాన్ చేయండి.**
- ✔ **మీ పిల్లలకు సహాయం చేయడంలో మొత్తం కుటుంబం పాల్గొనేలా చేయండి.**
- ✔ **పిల్లవాడు సరదాగా కార్యక్రమాలలో పాల్గొనేలా చేయండి.**
- ✔ **మీ పిల్లలతో వీలైనంత ఎక్కువ సేపు సంభాషిస్తూ పరస్పర చర్యలలో పాల్గొనండి.**

## గుర్తుంచుకోండి, ASD తో ఉన్న వ్యక్తులు -

- ✔ వారి రోజువారి జీవితంలో పద్ధతిగా ఉన్న దినచర్యను ఇష్టపడతారు.
- ✔ దృశ్య పరికరాలు, దృశ్య ప్రణాళికలు లేదా సామాజిక కథల వాడకం నుండి ప్రయోజనాన్ని పొందుతారు.

## ఈప్రక్రియలో మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవాలని గుర్తుంచుకోండి

- ✔ మీ ఇతర పిల్లలను విస్మరించవద్దు
- ✔ మీ ఆరోగ్యం కోసం క్రమమైన వ్యాయామం చేయండి మరియు విశ్రాంతి తీసుకోండి.
- ✔ మీ జీవిత భాగస్వామి మరియు ఇతర కుటుంబ సభ్యులను సంప్రదించడం మరియు వారితో సమయం గడపడం మర్చిపోవద్దు.

## మీ సంఘానికి తిరిగి ఇవ్వడానికి సహాయం చేయండి:

- ✔ మీకు సమీపంలో ఉన్న తోటివారి సహాయక బృందంలో చేరండి
- ✔ మీ అనుభవాన్ని ఇతర తల్లిదండ్రులతో పంచుకోండి
- ✔ ASD కి సంబంధించి మీ సంఘంలో అవగాహన పెంచండి మరియు ASDకి సంబంధించిన అపోహలను తొలగించండి.

# ASD కి నివారణ ఉందా?
# గుర్తుంచుకోండి..

- ASD ఒక వ్యాధి కాదు.
- ASD కి చికిత్స లేదు
- కానీ,సరైన విద్య - ప్రవర్తన మరియు సంభాషించుట ద్వారా ASD ఉన్న పిల్లలు నేర్చుకోవచ్చు మరియు మారవచ్చు.
- ప్రారంభ జోక్యం నేర్చుకోవడాన్ని,సంభాషించడాన్ని మరియు జీవిత ఫలితాలను మెరుగుపరచడాన్ని ప్రభావితం చేస్తుంది.

## ఏప్రిల్ ఆటిజం అవగాహన నెల

- ప్రారంభ జోక్యంతో,కుటుంబ సభ్యుల మరియు ఉపాధ్యాయుల అండతో,ASDతో ఉన్న వ్యక్తులు మంచి జీవితంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నారు.
- ఒక రోగ నిర్ధారణ ,ఆ వ్యక్తి జీవితంలో సంతోషానికి, శ్రేయస్సుకు అవరోధం కానీయకండి.




## నకిలీ వైద్యుల పట్ల జాగ్రత్త వహించండి

**గుర్తుంచుకోండి,**

మెటల్ ఛలేషన్, స్టెమ్ సెల్ థెరపీ,HBOT లేదా ఆహార మార్పులు (నిర్దిష్ట ఆహార అసహనాన్ని పరీక్షించకుండా) వంటి వివిధ పద్ధతుల ద్వారా ASD ని నయం చేస్తామని చెప్పుకునే వారు చాలా మంది ఉన్నారు. ఈ పద్ధతుల్లో ఏదీ ASD సంరక్షణకు ప్రభావవంతంగా ఉందని ఎటువంటి ఆధారాలు లేవు.

- ఈ పరిస్థితి గురించి మరింత అర్థం చేసుకోవడానికి ASD రంగంలో పరిశోధనలు కొనసాగుతున్నాయి.
- దయచేసి మీ నిస్సహాయత మరియు నిరాశలను మీ పిల్లల ఆరోగ్య విషయంలో దరిచేరనీయకండి.
- పూర్తి సమాచారం మరియు అవగాహన కలిగిన తల్లిదండ్రులుమాత్రమే తమ పిల్లలకు సమర్థవంతమైన సంరక్షణను అందించగలరు.

**మాకు కాల్ చేయండి**
+91 84484 48996

www.nayi-disha.org

**మీ సలహాలను లేదా ప్రశ్నలను మాకు రాయడానికి సంకోచించకండి**
*contactus@nayi-disha.org*

@nayidisharesourcecentre